వార్త

# ప్రపంచ దృష్టిని ఆకర్షించే విధంగా
# హైదరాబాద్ మెట్రోరైలు విస్తరణ

హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి డాక్టర్ ఎన్వీఎస్.రెడ్డి



**కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి డాక్టర్ ఎన్వీఎస్.రెడ్డి, అదనపు డీజీపీ షికాగోయెల్**

చిక్కడపల్లి, మార్చి 1ప్రభాతవార్త: హైదరాబాద్ మెట్రోరైల్ ను విస్తరింపచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి డాక్టర్ ఎన్వీఎస్.రెడ్డి అన్నారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా హైదరాబాద్ మెట్రోరైల్ వంటి ప్రజారవాణా వ్యవస్థ ద్వారాప్రజల జీవనోపాధి, నివాసయోగ్యత పెంచడానికి ఎంతో మేలు చేసే ప్రాజెక్టు అని అన్నారు. శుక్రవారం స్టేక్‌హోల్డర్ల కోసం మెట్రోరైలు భవన్‌లో 'టెక్నాలజీస్ ఫర్ అర్బన్ ట్రాన్సిట్ టు ఎన్‌హాన్స్ మొబిలిటీ అండ్ సేఫ్ యాక్సెసిబిలిటి (టియుటిఈఎం) అనే అంశంపై మొదటి దశ వర్క్‌షాప్ నిర్వహించింది. ఇటీవల జరిగిన అంతర్జాతీయ పోటీలో 'ప్రయాణీకుల భద్రతయాప్ సంబంధిత ప్రొటోకాల్‌ల అభివృద్ధి' కోసం టియుటిఈఎం ప్రాజెక్టుకోసం టియుటిఈఎం ప్రాజెక్ట్ బిట్స్ హైదరాబాద్ క్యాంపస్, ఐఐటి ముంబై, ఖరగ్‌పూర్ ద్వారా సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఇటీవల రూ.3.30కోట్ల గ్రాంట్‌ను డాక్టర్ ఎన్వీఎస్. రెడ్డి నేతృత్వంలో గెలుచుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ ఎన్వి ఎస్.రెడ్డి మాట్లాడుతూ నగరాల జీవనోపాధి, ప్రజారవాణావ్యవస్థప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ప్రజారవాణా వ్యవస్థ విజయం సాధించడంలో ఫీడర్ సేవల భద్రత, భద్రత యాప్‌ను అభివృద్ధి చేయడంలో పాల్గొన్న ప్రొఫెసర్‌లు, విద్యార్థులను సాధారణంగా ప్రయాణికులకు, భద్రతకు సంబంధించిన సమస్యలకు వినూత్న పరిష్కారాలు అందించాలని, ప్రధానంగా మహిళా ప్రయాణీకులను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు నెలకొల్పడానికి ముందు భద్రతకు సంబంధించిన సమస్యలను అధిగమించడానికి ప్రాథమిక సర్వేను హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో యాప్‌ను ప్రయాణీకులను ఆందోళను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధిచేయడం ప్రారంభించడం జరిగిందని,ఇది ప్రధానంగా స్మార్ట్‌ఫోన్, సాధారణ ఫోన్‌లలో వినియోగాన్ని కలిగి ఉంటుందన్నారు. 'యాప్' సురక్షితమైన ఫీడర్ సర్వీస్ రూట్ల ఎంపిక, సులభమైన నావిగేషన్ కోసం ల్యాండ్‌మార్క్‌లు, మెరుగైన భద్రత కోసం ప్రయాణీకులను జత చేయడం కష్టాల్లో ఉన్న ప్రయాణీకులు పోలీసులతో, తెలిసిన వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి స్పీడ్ డయల్ సౌకర్యం తదితర వాటిని ఎనేబుల్ చేస్తుందన్నారు. రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ షికాగోయెల్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి సురక్షిత నగరంగా మార్చేందుకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. **మిగతా సిటీ 3వ పేజీలో**

Date: 02/03/2024, Edition: Hyderabad(Hyderabad dist), Page: 1
Source : https://epaper.vaartha.com/

వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

# ప్రపంచ దృష్టిని ఆకర్షించే విధంగా హైదరాబాద్ మెట్రోరైల్‌ను విస్తరిస్తా

మొదటి పేజీ తరువాయి..

సాంకేతికతను విజయవంతం చేసేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో సురక్షితమైన ప్రయాణానికి సంబంధించి మహిళలు, ఇతర ప్రయాణీకులకు విశ్వా సం కల్పించానికి భధ్రతకు సంబంధించి 'యాప్' ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. బిట్స్ హైదరా బాద్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమ్యా ముఖర్జీ, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధి కౌశల్ సాహు, బిట్స్ హైదరాబాద్ ప్రొఫెసర్ సి.యోగేశ్వరి, ప్రొఫెసర్ ప్రశాంత్ సాహు, ఐఐటి ముంబైకి చెందిన ప్రొఫెసర్ అవిజిత్ మాజి, ఐఐటి ఖరగ్‌పూర్‌కు చెందిన ప్రొఫెసర్ అర్కోపాల్ గోస్వామి, ప్రొఫెసర్ శ్రేయాస్ భారులే, వివిధ సంస్థల ప్రతినిధులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

Date: 02/03/2024, Edition: Hyderabad(Hyderabad dist), Page: 3
Source : https://epaper.vaartha.com/